## పంటకోత ప్రయోగాలతో
# దిగుబడి అంచనా

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
■ తలమడుగు మండలం ఖోడద్ గ్రామంలో జొన్న పంట కోత పరిశీలన



4


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 9 ఏప్రిల్ 2025 | ■ 10 పేజీలు


# దంచికొడుతున్న ఎండలు

8లో



రోహిణి కార్తేలో రోల్లు పగులుతాయని పెద్దలు ఇప్పటికీ అంటుంటారు. కానీ రోహిణి కార్తేకు నెల రోజుల ముందే ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అగ్నిగోళాన్ని తలపిస్తున్న ఎండల దాటికి మాడులు పగిలే పరిస్థితులు తలపిస్తున్నాయి. అంతకంతకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రతాపానికి ప్రమాదకర పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో భీకరమైన వడగాల్పులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత మూడు రోజుల నుండి ఆదిలాబాద్, నిర్మల్ , మంచిర్యాల, ఆసిఫాబాద్ కొమరంభీం జిలాల్లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం ఎండల తీవ్రతకు అద్దం పడుతున్నాయి. ఉదయం ఏడు గంటలు దాటితే భానుడు నిప్పులు కక్కుతుండటంతో జనాలు గడపదాటి బయటకు వెళ్లాలంటేనే జనాలు భయపడిపోతున్నారు.

-ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



■ రోహిణి కార్తేకు నెల రోజుల ముందే భానుడి భగ భగలు
■ ఆదిలాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
■ పగటి వేళల్లో కర్ఫ్యూను తలపిస్తున్న ప్రధాన వీదులు
■ వడగాల్పుల ధాటికి అల్లాడుతున్న జనం ■ సింగరేణి గనుల్లో ఎండప్రచండం
■ వడగాలుతో వ్యాధుల బారిన వృద్ధులు, చిన్నారులు
■ అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

ఆదిలాబాద్ బోసి పోయిన ఎన్టీఆర్ చౌక్

10



# సన్నబియ్యంతో ఆరోగ్య ప్రయోజనాలు

■ సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి ■ బియ్యం దళారులకు విక్రయించొద్దు
■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ■ లబ్ధిదారుడి ఇంట్లో సహపంక్తి భోజనం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ది చేకూరుతుందని, సన్న బియ్యంతో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు సుజాత-రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## క్షుద్ర పూజల కలకలం

ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్డు గ్రామంలో ఓ ఇంటి ముందు మంగళవారం అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నేటి సమాజంలో ప్రపంచం ముందుకు వెళుతున్న సందర్భంలో జనాలు ఇంకా మూఢనమ్మకాలను నమ్ముతూ వస్తూనే ఉన్నారు. క్షుద్ర పూజలతో అంత బాగా జరుగుతుందని, సమస్యలు తీరుతాయని తెలిసి క్షుద్ర పూజలు చేసినట్లు సమాచారం. 5లో



# అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి

2




■ అట్టడుగువర్గాల అభ్యున్నతికి పాటుపడాలి
■ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలి
■ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించాలి..
■ సమీక్షా సమావేశంలో ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియంలో హాలులో పెద్దపల్లి, మంచిర్యాల కలెక్టర్లు కోయ శ్రీహర్ష, కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, డీసీపీ భాస్కర్, ఎస్సీ కమిషన్ జాతీయ సలహాదారులు సునీల్ బాబు, రీసెర్చ్ అధికారి డి.వరప్రసాద్, సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షా నిర్వహించారు.



## వివాహమైన వారం రోజులకే..
# విగత జీవిగా నవవధువు

■ వరకట్నం వేధింపులే కారణం
■ భర్త, అత్తమామల అరెస్టు..
■ మంచిర్యాల జిల్లా గొల్లపల్లిలో ఘటన

జీవితంలో పెళ్లి అనేది అత్యంత విశేషమైనది. ఇరువురిని మాత్రమే కాకుండా.. రెండు కుటుంబాలను ఒక్కటి చేసేదే పెళ్లి. అందుకే వివాహానికి అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు చూడాలని పెద్దలు అంటారు. పెళ్లి విషయంలో తొందర పనికి రాదు.తాజాగా మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గొల్లపల్లిలో ఓ నవవధువు వివాహం జరిగిన 22 రోజులకే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధించడంతో ఆమె ఈఘాతుకానికి పాల్పడింది.

4

# షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్





**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో గల మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సంచాలకులు డా॥జి. సునీల్ బాబు, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ, మంచిర్యాల, పెద్దపల్లి డిసిపిలు భాస్కర్, పి.కరుణాకర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ కేసుల లో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టి పరిహారం అందించాలని, ఎఫ్.ఐ.ఆర్., కన్విక్షన్లకు సంబంధించి సరైన విధముగా పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో 60 రోజులలోగా చార్జ్‌షీట్ నమోదు చేయాలని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును అర్హత గల వారికి త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల వారికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్థి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం విషయంలో జిల్లాలో 2022 వరకు పరిహారం అందించడం జరిగిందని, తదుపరి బడ్జెట్ కొరకు ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎస్సిల అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడంలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను 35 లక్షల రూపాయలు మంజూరు కాగా 14 కులాంతర వివాహ జంటలకు అందించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద జిల్లాలో 13 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 5 మంది అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వీరిలో ముగ్గురు విద్యార్థులకు నిధులు విడుదల చేయడం జరిగిందని, మిగిలిన ఇద్దరు విద్యార్థులు సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో సమర్పించిన తరువాత నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలోని హత్య, అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు శాఖ పరిధిలో సమగ్రంగా విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. కోర్టు లేనందున అట్టి కోర్టు ఏర్పాటుకు పరిశీలించాలని జాతీయ కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళగా కమిషన్ సభ్యులు స్పందిస్తూ కోర్టు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం అట్రాసిటీ కేసులకు సంబంధించి డివిజన్ల వారిగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి ఎ.సి.పి.లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ

### డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశ మనుగడ సాధ్యమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షించుకుందామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వల్ల ప్రమాదంలో పడ్డ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన, రాజ్యాంగాన్ని రచించిన మహాత్ములపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పేద వర్గాల అభ్యున్నతికి చాలా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తక్కవ విద్యాసాగర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్ముల దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పాల్దె అనిల్, రమణ, మనోహర్ రావు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు స్కూటీలు అందజేత

**బోథ్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గిఫ్ట్‌ఏస్మైల్ కార్యమ్రంలో భాగంగా తనవంతుగా వికలాంగులకు రెండు స్కూటీలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి నామమాత్రపు ముఖ్యమంత్రి

- తెలంగాణకు షాడో సీఎంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన ఆధీనంలోకి తీసుకున్నారు..
- రేవంత్ రెడ్డి ఇక డమ్మీ సీఎం
- బీజేపీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా



**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి నామమాత్రం సీఎంగానే కనపడుతున్నారని బీజేపీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన నిర్మల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ డీ ఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయమన్నారు. మీనాక్షి నటరాజన్ ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ వర్శిటీ భూముల వ్యవహారాన్ని సమీక్షించడాన్ని తప్పు పట్టారు. రేవంత్ రెడ్డి ఇక డమ్మీ సీఎం అనేది స్పష్టమైపోయిందని, ఆమె తీరు చూస్తే సీఎం రేవంత్ ఇంట్లో కూర్చోవాలా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన చేతిలోకి తీసుకున్నట్టుగా అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో మీనాక్షి నటరాజన్ ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకోనని చెప్పారని, కానీ ఆమె మాట తప్పి ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఏకంగా సచివాలయానికి రావడం వెనక రాహుల్ గాంధీ ఆదేశాలు ఉన్నాయని తేలిపోయిందన్నారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ లోనే తన నివాసంలో ఉండగా మీనాక్షి నటరాజన్ ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి రివ్యూ చేయడాన్ని బట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇక కోరలు లేని పాము అని అర్థం అవుతుందన్నారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ తమ విధానమంటున్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని కార్యక్రమాలను నిర్వహిస్తూ, పాదయాత్రలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. రాజ్యాంగ పరిరక్షణ విధానం ఓ నినాదంగానే మిగిలిపోయిందని, అది ఆచరణలో శూన్యమని మీనాక్షి నటరాజన్ నిరూపించాలని పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ గా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, గులామం నబీ ఆజాద్, వీరప్ప మొయిలీ, వయలార్ రవి వంటి నేతలు ఏనాడు ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని, గతంలో ప్రధానిగా, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న రాజీవ్ గాంధీ అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న అంజయ్యను ఎయిరుపోర్టులో అవమానించారని, తండ్రి రాజీవ్ గాంధీ బాటలోనే కుమారుడు రాహుల్ గాంధీ నడుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సర్కారును రాహుల్ గాంధీ రిమోట్ కంట్రోల్ ద్వారా నడిపించాలనుకుంటున్నారని, అందుకే మీనాక్షి నటరాజనన్ డీఫ్యాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారన్నారు. మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, నవీన్, పద్మాకర్, సత్యం చంద్రకాంత్, ముత్యం రెడ్డి, జమాల్, విలాస్, విజయ్, తిరుమల చారి, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామంలో 9న జరగాల్సిన మైనర్ బాలిక వివాహాన్ని ముందస్తు సమాచారం మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలసి తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. బంధువులు, కుటుంబ సభ్యులు, కుల పెద్దలకు కౌన్సిలింగ్ నిర్వహించి బాలికను తాత్కాలిక వసతి నిమిత్తం జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇరువైపులా కుటుంబ సభ్యులు, పురోహితుల పైన, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున బాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 18 సంవత్సరాలు నిండిన



తరువాతనే వివాహము చేయాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1098 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## టైగర్‌జోన్ పేరుతో ఇబ్బంది పెట్టొద్దు

**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో జన్నారం మండల ప్రజలను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని సామాజిక ఉద్యమకారుడు భూమాచారి అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ లోని హెచ్‌సియులో వర్తించని నిబంధనలు జన్నారం కవ్వాల్ టైగర్ జోన్లో ఎలా వర్తిస్తాయని పేర్కొన్నారు. అటవీ అధికారులు ఎన్జీవో సంఘ నాయకులు, ఇక్కడి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్ మనీష్ తిరుపతి పాల్గొన్నారు.





## విద్యార్థులు కృత్రిమ మేధాను
# అందిపుచ్చుకోవాలి

■ కృత్రిమ మేధతోనే విద్యారంగంలో సంస్కరణలు ■ వెనుకబడిన విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమం
■ ఆరెగూడ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాంను ప్రారంభించిన కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువులో వెనుక బడిన విద్యార్థులను ముందుకు తీసుకు వచ్చేందుకు ఏఐ ద్వారా ప్రత్యేక వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రాంను మంగళవారం ఆరెగూడ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాథమిక తరగతుల విద్యార్థుల కోసం వారు చదువులో ముందుండటానికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కృత్రిమ మేధను విద్యారంగంలో అమలు చేయడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది విద్యార్థులకు వారి వారి స్థాయిలకు అనుగుణంగా సాధనతో పాటు విద్యా బోధన చేస్తుందని, ఒక్కొక్క కంప్యూటర్ పదిమంది ఉపాధ్యాయులతో సమానమని, కావున విద్యార్థులందరూ సద్వినియోగపరచుకోవాలని విద్యార్థుల్లో ప్రేరణ నింపడం జరిగింది.ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నా ప్రాథమికస్థాయిలో భాషలో అభ్యసనా సామర్థ్యాలతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియల్లో వెనుకబాటులోనే ఉంటున్నారని తెలిపారు. కావున ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం జరుగుతుందన్నారు. వారానికి నాలుగు రోజులపాటు నిర్వహించే కృత్రిమ మేధ బోధన ద్వారా విద్యార్థుల్లో తప్పని సరిగా అభ్యసన స్థాయిలు మెరుగుపడతాయని వారు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మండల మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్, తహసిల్దార్ కిరణ్, ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయుడు పర్వ చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# తులం బంగారం ఇవ్వాలి
## ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోథ్, సోనాల మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రారంభించిన లక్ష రూపాయలే ఇస్తున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం జాడే లేదని అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి హామీ ఇచ్చిన తులం బంగారం త్వరగా అందజేయాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 130 మంది లబ్ధిదారులకు దాదాపు 30 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో బోథ్ తహశీల్దార్ సుభాష్ చంద్ర, తహశీల్దార్ మల్లేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సన్న బియ్యాన్ని ప్రతి లబ్ధిదారుడు
# సద్వినియోగం చేసుకోవాలి

**వాంకిడి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)** ప్రజా సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి రేషన్ కార్డ్ దారుడు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యతతో కూడిన సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, రేషన్ డీలర్లు ఎలాంటి అవకతవకల పాలపాకుండా సక్రమంగా కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించారు. వేసవికాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని, మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల తాసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, వివిధ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో నేడు మెగా రక్తదాన శిబిరం

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)** సింగరేణి యజమాన్యం ఆధ్వర్యంలో ఏరియాలోని ఎంవిటీసీ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మెగా రక్తదాన శిబిరానికి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరవు తున్నారని ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 850 మంది తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని వీరికి ప్రతి 15 రోజులు ఒకేసారి రక్తం అవసరం ఉంటుందన్నారు. ప్రస్తుతం వేసవి కావడం విద్య సంస్థలకు సెలవులు ప్రకటించడంతో యువకులు రక్తదానానికినానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ సందర్భంగా సింగరేణి యువ కార్మి కులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని, సింగరేణి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## 44 ఏళ్ల తర్వాత
# కలవనున్నారు

-12న ఆదిలాబాద్ పాలిటెక్నిక్‌లో గెట్ టూ గెదర్
- పూర్వ విద్యార్థులు పాల్గొనాలని పిలుపు
-1980 నుండి 40కి పైగా బ్యాచులు పూర్తి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో చరిత్రలలో మొదటిసారిగా 1980 నుండి అన్ని బ్యాచులకు సంబంధించి పూర్వ సమ్మేళననాన్ని ఈనెల 12న నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమ్మేళనానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని కళాశాలలో ప్రిన్సిపాల్ బండి రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. అందుబాటులో ఉన్న అల్యూమ్ని మెంబర్స్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 12న జరిగే కార్యక్రమంపై చర్చించారు. పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ పలు సలహా సూచనలు ఇచ్చారు. ఈ వెంట్‌కు సంబంధించి పలువురికి పలు బాధ్యతలు ఇస్తూ పలు కమిటీలను వేశారు. అనంతరం అడహాక్ కమిటీని పూర్వ విద్యార్థుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా అభయ్ రాజ్, కార్యదర్శిగా ఉమ శంకర్, కోశాధికారిగా విజయ్ బాబు, కమిటీ సభ్యులుగా ఫాతిమా, నీల్ కమల్, జి.శ్రీకాంత్, ఆర్ సందీప్, ఆర్.ప్రణయ్, టి.అజయ్, ఎన్ రుత్విక్‌ను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటించారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే ఈనెల 12న పూర్వ విద్యార్థుల మొదటి అల్యూమ్ని సమావేశం జరగనున్నట్లు ప్రిన్సిపాల్ బండి రాంబాబు పేర్కొన్నారు. 1980 నుండి 2024 వరకు దాదాపు 40కిపైగా బ్యాచులు పూర్తయ్యాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. వారికి సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా సందేశాన్ని పంపుతూ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. కలిసి చదువుకున్న రోజులను నెమరవేసుకోవడానికి, తోటి స్నేహితులను, అధ్యాపకులను కలవడానికి ఇదొక మంచి వేదిక అని కొనియాడారు. కావున పూర్వ విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.



# దీర్ఘకాలిక వ్యాధులలో లివర్ సిర్రోసిస్

## బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య..

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)** మెడికల్ అటెండెన్స్ రూల్స్ ప్రకారం దీర్ఘకాలికమైన వ్యాధులలో లివర్ సిర్రోసిస్ వ్యాధిని కూడా ఆమోదించినట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) జిల్లా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. స్టాండర్డ్ డైజేషన్ కమిటీలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి, బిఎంఎస్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా చర్చించి కోల్ ఇండియా యాజమాన్యాన్ని ఒప్పించి మెప్పించి మెడికల్ అటెండెన్స్ రూల్స్ ప్రకారము దీర్ఘకాలికమైన వ్యాధులను గుర్తించిన విధంగా లివర్ సిరోసిస్ వ్యాధిని కూడ లిస్టులో చేర్చాలని డిమాండ్ మేరకు ఆమోదించారని తెలిపారు. సంస్థ మెడికల్ బోర్డుకు గతంలో దీర్ఘకాలికమైన జబ్బులైన గుండె జబ్బు, టీబి, క్యాన్సర్, లెప్రసి, పక్షవాతం, మూత్రపిండ వ్యాధులు, హెచ్.ఐ.వి., మెదడు వ్యాధితో పాటు లివర్ సిర్రోసిస్ కలిపారన్నారు. దీర్ఘకాలికమైన వ్యాధులకు మెడికల్ బోర్డు నిర్ధారణ చేసే వరకు ప్రత్యేక సెలవు మంజూరు చేయబడిన 50 శాతం (మూల వేతనం వేరియబుల్ డియర్ నెస్ అలవెన్స్ం స్పెషల్ డియర్ నెస్ అలవెన్స్) ఏ విధంగా చెల్లిస్తున్నారో లివర్ సిర్రోసిస్ జబ్బుకు కూడ ప్రత్యేక సెలవుతో కూడిన వేతనం చెల్లిస్తారని వెల్లడించారు.







### పంటకోత ప్రయోగాలతో

# దిగుబడి అంచనా వేయవచ్చు

**కోదడి గ్రామంలో జొన్న పంటను పరిశీలించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**

**తలమడుగు, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

పంటకోత ప్రయోగాలతో దిగుబడి అంచనాను క్షేత్రస్థాయిలో పరిశీలించవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం తలమడుగు మండలం ఖోడద్ గ్రామ రైతు పొలంలో జొన్న పంట కోతను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా జొన్న పంట కో స్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించిన ఆయన కోసిన జొన్న కంకులు ఎన్ని కిలోలు ఉన్నాయో తూకం వేసి తెలుసుకున్నారు. అనంతరం కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎక్కువగా జొ న్న పంటను వేశారని, ఎకరానికి ఎన్ని కిలోల జొన్న పంట వస్తుందన్న అంచనాలను ప్రభుత్వానికి పంపి స్తున్నట్లు పేర్కొన్నారు. పంట దిగుబడిని అంచనా వేయడానికి పంటల బీమా, పంటల ఉత్పత్తి, ఆహారభద్రత వంటి విషయాలకు సంబంధించిన నిర్ణ యాలు తీసుకోవడానికి ఉపయోగపడే సమాచారా న్ని అందించడానికి జాతీయ స్థాయిలో పంట దిగు బడిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో తహసీల్దార్ రాజ్‌మోహన్, సీపీవో వెంకట రమణ, ఎంపీడీవో, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు లెక్కలు బోధించిన కలెక్టర్..**

తలమడుగు మండలం ఖోడద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం, కిచెన్, స్టార్ రూమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు లెక్కలు బోధించారు. విద్యార్థికి కూ డికలు, తీసివేతలు ఎలా చేయాలో దగ్గరుండి బోధించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏఐ ఆధారిత విద్యా వి ధానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేసేం దుకు ప్రాథమిక పాఠశాలలో వెన కబడిన 3,4,5 తరగతుల విద్యార్థులకు బేసిక్ మ్యా థ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవడంతో పాటు వారిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఏఐ భోదన ఎంతో సహా యకారిగా పని చేస్తుందని కలెక్టర్ అన్నారు. అందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు దగ్గరుండి నేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఈఓ పాల్గొన్నారు.







### గర్భిణీలు, బాలింతలు

## పోషకాహార్ని తీసుకోవాలి

**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మా అన్నారు. మంగళవారం చెన్నారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 2లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోషణ పక్వాడ ప్రోగ్రామ్స్ నేటి నుండి 22తేదీ వరకు షెడ్యూల్ ప్రకారంగా అన్నీ అంగన్వాడీ సెంటర్స్‌లో పోషకాహారం పైన తల్లులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదటి రోజుగా జన్నారం-2 అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణిలకు, తల్లులకు సరైన పోషకాహారం తీసుకోవాలని, గర్భిణీ మొదటి నెల నుండి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు ఉండే 1000 రోజుల ప్రాముక్యథ గురించి వివరించారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటుందని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా అందరికీ పోషకాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుజాత, సునీత, పార్వతి ఆశ, అంజుమాబాను గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టుకూ సాగునీరందించాలి

**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జన్నారంలోని సింగరాయపేట తపాలపూర్ గ్రామాల్లో కడెం ప్రాజెక్టు ప్రధాన డిస్ట్రిబ్యూటరీ కాలువలు 19, 22 ద్వారా రైతుల యాసంగి పొలాలకు చివరి ఆయకట్టు వరకు మరో రెండు చదువుల నీరందించాలని చింతగూడ పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ కమ్మల విజయ ధర్మ అన్నారు. మంగళవారం సింగరాయపేట గ్రామ శివారులో రైతులతో కలిసి నిరసన తెలిపారు సందర్భంగా వారు మాట్లాడారు. ఈ రెండు గ్రామాల ఏరియాలో దాదాపు 15 0ఎకరాలకు ఇంకో రెండు తడుల నీరు అందిస్తే పూర్తి స్థాయిలో పంటలు పండుతాయన్నారు. లేకుంటే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇరిగేషన్



అధికారులు స్పందించి ఈ రెండు డిస్ట్రిబ్యూటరీల ద్వారా మరో రెండు తడుల నీటిని అందించి, పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు. నీరు అందించి రైతులను ఆదుకోవాన్నారు. కార్యక్రమంలో భూమన్న, రవికుమార్, రామన్న ఉన్నారు.

## సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలి

**మందమర్రి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద బడుగు బలహీన వర్గాలకు కడుపునిండా భోజనం అందించేందుకు సన్న బియ్యం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టగా అధికారులు క్షేత్రస్థాయిలో పథకం తీరును ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా తహసీల్దార్ సతీష్ కుమార్ రెవెన్యూ అధికారులతో కలిసి పట్టణంలోని ఒకటో జోన్‌కు చెందిన సన్న బియ్యం లబ్ధిదారురాలు పొన్నగంటి సుగుణ-లింగయ్య దంపతుల ఇంట్లో సన్నబియ్యంతో చేసిన వంటను మంగళవారం రుచి చూశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యంతో చేసిన వంటను రుచి చూశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వం ధనవంతులు తినే సన్నబియ్యంను నిరుపేదల కడుపు నింపాలనే ఆశయంతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న



బియ్యం సరఫరా చేస్తుందని అన్నారు. కార్డుదారులు సకలంలో చౌక ధరల దుకాణం వెళ్లి బియ్యం తీసుకొని సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ రవీందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్‌లు పాల్గొన్నారు.

### ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో

## శిక్షకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా క్రీడా యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాల నిర్వహణ కొరకు ఆసక్తి గల పి.డి.పి.ఈ.టి., సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8.30 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు శిక్షణ అందించవలసి ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలలోని 14 సంవత్సరాల బాల బాలికలకు మాత్రమే శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షకులకు క్రీడా ప్రాధికార సంస్థ నుండి పారితోషికం అందించడం జరుగుతుందని, క్రీడా సామాగ్రి కొంత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల పి.డి. / పి.ఈ.టి.లు, సీనియర్ క్రీడాకారులు ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని రెండవ అంతస్తులోని 28వ నంబర్‌లోని జిల్లా క్రీడా యువజన సేవల శాఖ కార్యాలయంలో స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, క్రీడా ప్రావీణ్య ధృవపత్రాల నకల ప్రతులు జతపరిచి దరఖాస్తు చేయాలని, వివరాలకు 9963539234 నంబర్‌కు ఫోన్‌చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

### ఉద్యోగాలు ఇప్పిస్తామని

## డబ్బులు వసూలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లాలోని పలు శాఖల్లో అవినీతి రాజ్యమేలుతోంది.. కొంతమంది అధికారులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టారీతిన వసూళ్లకు పాల్పడుతుంటే కింది స్థాయి సిబ్బంది సైతం అదే దారిలో నడుస్తున్నారు. తాత్కాలిక ఉద్యోగుల దగ్గర నుండి డబ్బుల వసూలు కొనసాగుతుండగా, తాజాగా జిల్లాలోని ఓ శాఖలో జిల్లా స్థాయి అధికారి తమ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.2 లక్షలపైగా ఒక్కొక్కరి నుండి వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఆ ఉద్యోగి డబ్బులు తీసుకున్న వారికి ఉద్యోగాలు ఇప్పించ కపోగా డబ్బులు ఇవ్వమని అడిగితే స్పందించకపోవ డంతో విసిగిపోయిన బాధితులు పోలీ సులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ విష యమై జిల్లా స్థాయి అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

## మంచిర్యాల జిల్లాలో నవ వధువు బలవన్మరణం



**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

వివాహం జరిగిన 22 రోజులకే నవవధువు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హాజీపూర్ మండలం టికనపల్లి గ్రామానికి చెందిన కంది కవిత- శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. కాగా చిన్న కూతురు శృతిని పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఘర్షకుర్తి సాయికి ఇచ్చి గత నెల16న వివాహం జరిపించారు. ఈ సమయంలో వరకట్నం కింద 9 తులాల బంగారం, రూ .5 లక్షల కట్నంతో పాటు ఇతర వంట సామగ్రి అందజేశారు. వివాహ సమయంలో ఒప్పుకున్న దాని ప్రకారం లాంచనాలు ఇచ్చి పెళ్లి జరిపించారు. అయితే పెళ్లి జరిగిన వారం రోజుల తర్వాత నుంచి భర్త సాయితో పాటు అత్త మామ లక్ష్మి, శంకరయ్య మానసికంగా ఇబ్బంది పెడుతూ పెళ్లికి ఆరు లక్షల రూపాయలు ఖర్చు అయిందని ఈ మొత్తాన్ని మీ తల్లిదండ్రుల నుండి తేవాలని శ్రుతిని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. దీంతో శృతి భర్త సాయికి రాత్రి 50 వేల రూపాయలు అందజేసి మిగతా సొమ్మును తొందరలో ఇస్తామని నచ్చజెప్పి శృతి తల్లిదండ్రులు టీకనపల్లి గ్రామానికి తిరిగి వెళ్లారు. దీంతో మనస్థాపానికి గురైన శృతి తెల్లవారుజామున 6 గంటల సమయంలో అత్తగారిం ట్లోని బాత్రూంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు శృతి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు శృతి ఆత్మహత్యకు కారకులైన అత్త, మామ, భర్తను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఏఐసిడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శిగా అల్లి రాజేందర్



**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

సింగరేణి ఏరియాలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ కు జాతీయ కార్యదర్శి (ఆఫీస్ బేరర్) గా అల్లి రాజేందర్ ఎన్నిక కావడం హర్షనీయమని ఏరియా జిఎం కార్యాలయ సిబ్బంది తెలిపారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో యూనియన్లకు అతీతంగా జిఎం కార్యాలయ సిబ్బంది అల్లి రాజేందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచి పెట్టి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... అల్లి రాజేందర్ సేవలను కొనియాడారు. అతి చిన్న వయస్సులో జాతీయస్థాయి నాయకుడిగా తమతో కలిసి పనిచేసే అల్లి రాజేందర్ ఎదగడం తమకు చాలా గర్వకారణమని తెలిపారు. భవిష్యతులో సింగరేణి సమస్యలను కోల్ ఇండియా స్థాయిలో తీసుకు వెళ్లడానికి ఇది మరో మంచి అవకాశముందన్నారు. అనంతరం సన్మాన గ్రహీత అల్లి రాజేందర్ మాట్లాడుతూ.. ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ లో జాతీయ కార్యదర్శిగా అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి ప్రతి విషయంలో తనకు తోడున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి కార్మికుడు ఏదైనా ఒక కార్మిక సంఘంలో పనిచేస్తూ, కార్మిక సంఘాల బలోపేతం చేసుకొని, మనకున్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ వంతు పనిచేస్తూ, యాజమాన్యంపై పోరాడుతూ, కార్మికులను చైతన్యవంతం చేయాలన్నారు. ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని, భవిష్యతులో ఐక్య పోరాటాలు ఉంటాయని, అందరూ కలిసి యూనియన్లకు అతీతంగా పోరాడితే సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### పేద కుటుంబాలకు అండగా
## సీఎం సహాయనిధి

**ముథోల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో చేయూతనిస్తుందని ముథోల్ తాలూకా కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ అన్నారు. మంగళవారం భైంసా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయా మండలాల లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే సుమారు రూ. 3, 20, 000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల నాయకులు, తదితరులున్నారు.

## పరిసరాల శుభ్రత పాటించాలి




**బెల్లంపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని వంద పడకల దవాఖానను డాక్టర్ మూర్తి పేర్కొన్నారు. బెల్లంపల్లి వంద పడకల దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం పరిసరాల పరిశుభ్రత, కాయకల్ప కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు, కాలెక్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. చేతులను ఎలా శుభ్రం ఉంచుకోవాలి, పరిశుభ్రంగా ఉంచుకోని పక్షంలో జరిగే నష్టాల గురించి సమగ్రంగా వివరించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్



**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్మలపేట గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. పెరుగంటి రాజ్ కుమార్, బొద్దున మోహన్ రావు, సీపెల్లి ప్రదీప్ ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వారి వద్ద రూ. 2120 నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకునట్లు ఎస్సై తెలిపారు.

## క్షయ నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

**నార్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

సంపూర్ణ క్షయ నిర్మూలన ప్రభుత్వ ధ్యేయం అని జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్ అన్నారు. ఆయన మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సామజిక ఆసుపత్రిలో తనిఖీ చేసి వైద్యులతో సమావేశమై మాట్లాడారు. క్షయ అనేది ప్రతి మనిషికీ ఉంటుందన్నారు. క్షయ సోకి ఉన్న వారు తమ తెమడ పరీక్షలు చేసి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే మందులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రోడ్ల అభివృద్ధి జరిగిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం నుంచి గాజిలి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలనే మిగిలాయని విమర్శించారు. అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ తరఫున పోరాడు తామన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్
## కార్యవర్గం ఎన్నిక

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని స్థానిక న్యాయస్థానంలో సోమవారం రాత్రి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా కొమిరెడ్డి సత్తన్న, ప్రధాన కార్యదర్శి గా ఎస్ ప్రదీప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా నళిని కాంత్, జాయింట్ సెక్రటరీగా ఎన్ సత్యగౌడ్, లైబ్రరీ సెక్రటరీగా షఫీక్, ట్రెజరర్ గా సుమన్ చక్రవర్తి, క్రీడలు సాంస్కృతిక సభ్యులుగా బి సంతోష్, లేడీ రిప్రజెంటేటివ్ గా జి.పద్మ, కార్యనిర్వాహక సభ్యులుగా రెడ్డిమల్ల ప్రకాశం, రహమతుల్ల, సదాశివ్, లను ఎన్నుకున్నారు. ఎలక్షన్ అధికారులుగా గోవిందరావు, పాల్సన్ లు వ్యవహరించారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన వారిని సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





### రాజ్యాంగ స్ఫూర్తిని
## కొనసాగించాలి

**సారంగాపూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని ప్రోగ్రామ్ ఇంచార్జీ భైంసా మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని చించోలి(బి),గోపాల్ పెట్, సోనాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు,జై బీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి హాజరై మహాత్మ గాంధీ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ బిజెపి అనుసరిస్తున్న వైఖరినీ ప్రజలకు వివరిస్తూ.. జై బాపు జై బీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం కోసం స్వతంత్రం వచ్చినా నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్,కిసాన్ సెల్ వర్కింగ్ ప్రసిడెంట్ పోతారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి,నాయకులు నారాయణరెడ్డి, వెంకటరమణారెడ్డి, నవీన్ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మధుకర్, సత్యం,సత్యపాల్ రెడ్డి, చందు, సురేందర్, బోజన్న, సలీం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో పోషన్ పక్వాడ్

**మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలోని ఏసీసీ అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి హాజరై పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణకు గర్భిణీలు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ ఎన్. పద్మ, సహాయకురాలు లత, తదితరులు పాల్గొన్నారు.



### ఉట్నూర్ ఎక్స్ రోడ్డు గ్రామంలో అర్ధరాత్రి
## క్షుద్ర పూజల కలకలం



**ఉట్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఎక్స్ రోడ్డు గ్రామంలో ఓ ఇంటి ముందు మంగళవారం అర్ధరాత్రి క్షుద్ర పూజలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నేటి సమాజంలో ప్రపంచం ముందుకు వెళుతున్న సందర్భంలో జనాలు ఇంకా మూఢనమ్మకాలను నమ్ముతూ వస్తూనే ఉన్నారు. క్షుద్ర పూజలతో అంత బాగా జరుగుతుందని, సమస్యలు తీరుతాయని తెలిసి క్షద్ర పూజలు చేసినట్లు సమాచారం. ఈ విషయమై ఉట్నూర్ సీఐ మొగిలిని వివరణ అడగగా క్షుద్రపూజలు చేసినట్లు సంచారం వచ్చిందని, దీని పై విచారణ చేస్తున్నామని తెలిపారు.

**క్షుద్ర పూజలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..**

మండలంలోని ఎక్స్ రోడ్డు గ్రామంలో ఓ ఇంటి ముందు క్షుద్రపూజలు చేసి, గుంత తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు 100కి ఫోన్ చేసి విన్నవించారు. వెంటనే పోలీసులు గ్రామా నికి చేరుకోగా జరిగిన సంఘటన పై వివరాలు తెలిపారు. ఇంటి ముందు క్షుద్రపూజలు చేయడంతో పాటుగా గుంత తవ్వారని, పూజలు, గుంత తవ్విన చోట ఫోటోలు, వీడియోలు తీశామని, క్షుద్ర పూజలతో ఏమైనా కీడు జరుగుతుందని, ఇలాంటి సంఘటనలు జరగకుండా క్షుద్ర పూజలు జరిపించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులకు విన్నవించినట్లు సీఐ తెలిపారు.

# బీఎస్పీ మండల కమిటీ నియామకం

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) లక్షెట్టిపేట మండల కమిటీని మంగళవారం స్థానిక గురునానక్ గార్డెన్స్ లో జోనల్ కో-ఆర్డినేటర్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా జోనల్ కో-ఆర్డినేటర్ కాదాసి రవీందర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగంను, బహుజన సమాజపు హక్కులను కాపాడేది కేవలం బీఎస్పీ పార్టీ మాత్రమేనని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, అగ్రవర్ణాల పేదల సంక్షేమానికి కృషి చేసేదే బీఎస్పీ అని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడానికే కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు నారాయణ గౌడ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా పని చేయడమే బీఎస్పీ లక్ష్యమన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులుగా బెక్కం సృజన్, ప్రధాన కార్యదర్శి గా దీటి శరత్ కుమార్, ట్రెజరర్ గా బోనగిరి మహేష్,జాయింట్ సెక్రటరీగా చిప్పకుర్తి సంతోష్, సభ్యులు చొప్పదండి ప్రశాంత్, మెడపట్ల శ్రీ వరుణ్, బిరుదుల రవి,అడ్లూరి రాజశేఖర్, బంటి, సంజయ్, శేఖర్,కొల్లూరి ప్రశాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం బోథ్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తలు నాయకులు, సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని, గ్రామాల్లో గులాబీజెండాను ఎగురేయాలని సూచించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. రైతులతోపాటు అన్ని వర్గాల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత నెలకుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.

## చట్టాలపై అవగాహన కల్పించాలి




**జన్నారం, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
అందరూ చట్టాలను గౌరవించాలని, వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, సామాజిక ఉద్యమకారుడు ఆర్యవైశ్య మండల ఉపాధ్యక్షుడు వెలిచాల బ్రహ్మానందం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల హక్కులు బాధ్యతలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో కోతుల బెడద నుంచి అధికారులు, ప్రజలను కాపాడాలని కోరారు.

## చలివేంద్రం ఏర్పాటు




**లక్షెట్టిపేట, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారి దాహార్తి తీర్చేందుకు మంగళవారం కార్యాలయం ఆవరణలో చలివేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ మోతిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ... తాహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కరిమల వాటర్ ప్లాంట్ యజమాని చింతల శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ దిలీప్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చెన్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
బిజెపి ఆధ్వర్యంలో రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. చెన్నూరు మండలంలోని సుద్దాల రేషన్ షాపు వద్ద పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడల వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేస్తుంటే తమ నాయకుడైన నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని, రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆలం బాపు, పూర్ణ శంకర్, కొట్టూరి వెంకటేష్, కొటారి బాపు, రాజేష్, స్వరూపారాణి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**బెజ్జూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలంలోని పెద్ది సిద్దాపూర్ గ్రామానికి చెందిన సిడెం రాజ్ కుమార్, ఎం.శ్రీనివాస్, లంబడి గూడ గ్రామానికి చెందిన సపావట్ విలాస్, సపావట్ శారద, బోగుడ గూడ గ్రామానికి చెందిన ముడిమడుగుల విజయ్ కుమార్, బారేగూడ గ్రామానికి చెందిన శారద గురునాథం ముంజంపల్లి గ్రామానికి చెందిన శనిగారం స్నేహ, పాపన్ పేట గ్రామానికి చెందిన బుజాడి సంతోష్‌లకు ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బిజెపి నాయకులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దారులకు మంజూ రైన చెక్కులను దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నేరుగా అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ చెక్కులను అంద జేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాడి తిరుపతి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్లయ్య, మండల కోఆర్డినేటర్ డిగంబర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి, రామయ్య, వాసివుల్లా ఖాన్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలకృష్ణ, తిరుపతి, దిలీప్ కుమార్, కిష్టయ్య, తిరుపతి గౌడ్, మహేష్, శ్యాంసుందర్, రాజారాం, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మహిళలు వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**మందమర్రి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా వారి కుటుంబాలకు అండగా నిలబడాలనే లక్ష్యంతో వృత్తి శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ కోరారు. మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ వృత్తి శిక్షణ తరగతులు ఈనెల ముగిస్తుండటంతో శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు, యువతులకు, యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం ఏరియాలో మహిళలకు, యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించామన్నారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని సింగరేణి సేవా సమితి ఎన్నో కోర్సులు ప్రవేశపెడుతున్నామన్నారు. సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన వాటిని విక్రయించడానికి హైదరాబాద్ శిల్పారామంలో, ప్రతి సంవత్సరం జరుగు నాంపల్లి ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభ్యులు కవిత, మణి, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ నెల్సన్, నరేష్, శిక్షకురాలు రజిత పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్

**కుభీర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, నమోదు కాని వస్తువులు, చట్ట విరుద్ధమైన పదార్థాలను వెలికి తీయడంతోపాటు అనుమానితులపై నిఘా, చట్ట వివిధ కార్యకలాపాలు నిరోధించడమే లక్ష్యంగా అన్ని గ్రామాలలో కర్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ సూచించారు. మంగళవారం తెల్లవారుజామున కుభీర్ మండలం చొండి గ్రామంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తుల సంచారంపై నిఘా పెట్టాలన్నారు. ఆధారాలు లేకుండా ఇల్లు అద్దెకు ఇవ్వకూడదని పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు తక్కువ ధరకు వాహనాలను అమ్మితే వాటిని కొనుక్కోవద్దని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు తమ వాహనాలను నడపకుండా జాగ్రత్త పడాలన్నారు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని సూచించారు. అనంతరం ఏప్రిల్ 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. 57 ద్విచక్ర వాహనాలు, ఒక ఫోర్ వీలర్, ఐదు ఆటోలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా భైంసా రూరల్ సీఐ నైలు నాయక్, కుభీర్, కుంటాల, భైంసా రూరల్ ఎస్సైలు పీ. రవీందర్, అశోక్, శంకర్‌తో పాటు భైంసా సర్కిల్ పోలీస్ సిబ్బంది, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుకురి రామ్‌చందర్ ఆదేశానుసారం మంగళవారం బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, సెక్రటరీ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ గౌడ్, శ్రీనివాస్, కంపెల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.





## కొండగట్టుకు పాదయాత్ర

ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఆంజనేయ స్వామి దీక్షాపరులు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో ప్రధాన అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర విజయవంతం కావాలన్నారు. పాదయాత్రగా బయలుదేరిన వారిలో చిప్ప కిరణ్, సైదం అంజన్న, రాపర్తి ప్రశాంత్, నికురే లహన్సు, రాజేశ్వర్, బుచ్చయ్య, సుధీర్, రమేష్, చిన్ను, రాజు ఉన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



వాంకిడి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో డైలీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాంకిడి ప్రీమియర్ లీగ్ సీజన్-3ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని షెడ్యూల్ ప్రకారం క్రీడాకారులని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, తీర్యాని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జగదీష్ వ్యాపారులు విలాస్, అవినాష్, ప్రవీణ్, డైలీ క్రికెట్ యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

మందమర్రి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో టీఎస్ పాలిసెట్ 2025 పరీక్షకు ఉచిత బోధన తరగతులు నిర్వహిస్తున్నామని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం తెలిపారు. పట్టణంలోని పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత శిక్షణ తరగతులు ఏప్రిల్ 10 నుండి మే 10 వరకు సింగరేణి పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. 2025లో పదవ తరగతి పూర్తి చేసిన సింగరేణి పాఠశాలతో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు అర్హులని ఆయన స్పష్టం చేశారు. పాలిసెట్ అర్హత పరీక్ష ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ వంటి విభాగాల్లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు సమీపంలోని సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా 4 98492 15692 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



# కొనుగోలు కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి



## జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్

దండేపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వాహకులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట, హాజీపూర్ మండలాల కేంద్రం నిర్వాహకులకు అదే విదంగా సంభందిత శాఖల అధికారుల సమక్షంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు యాసంగిలో సాగు చేసిన వరి ధాన్యంను సన్నరకం దొడ్డు రకం వేరు వేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. ఏగ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర రూ.2320 అదే విధంగా సాధారణ రకం ధాన్యానికి రూ.2300 నిర్ణయించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో మంచి నీటి సౌకర్యంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అంతే కాకుండా తూకం వేసేందుకు ఖాంటా బాట్లు, మాయిశ్చర్ మిషన్, ప్యాడీ మీ టర్స్, డిజిటల్ మెట్రోమీటర్స్, గన్నీ సంచులు అందుబాటులో ఉంచుకో వాలని సూచించారు. అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉంటుందని కేంద్రంలో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని కనీసం ఒక్కో కేంద్రంలో 25టార్పాలిన్ కవర్లు ముందుగానే ఉంచుకునే విధంగా జాగ్రత్త పడాలన్నారు. కేంద్రాలకు ఇచ్చిన గన్ని సంచుల వివరాలు ఎప్పటి కప్పుడు రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు కేంద్రాల వద్ద ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా కేంద్రాల్లో ఏలాంటి అవకతవకలు రాకుండా జాగ్రత్త పడాలన్నారు. డీసీఎస్‌వో బ్రహ్మరావు, డీఆర్‌డీవో కిషన్, డీసీ ఎస్ఎం శ్రీకల, లక్సెట్టిపేట తహసీల్దార్ దిలీప్‌కుమార్‌తో పాటు కేంద్రం నిర్వాహకులు, రవాణ, మార్కెటింగ్, సెర్ప్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఫవివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికే కార్యాలయాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో దిలీప్ కుమార్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం



జైనథ్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
జైనథ్ మండలం రాంపూర్ (టి) లోని ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం లస్మన్న, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దాదాపు 32 రకాల వంటకాలను ప్రదర్శించగా ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ప్రిన్సిపల్ వీరకుమార్, ఉపాధ్యాయులు విఠల్, హేమలత, సురేష్ ఉన్నారు.

# దేశంలో నియంతృత్వ పాలన సాగుతుంది

## ఎమ్మెల్సీ దండే విఠల్



కాగజ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్సీ దండే విఠల్ ఆరోపించారు. జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెం ట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. దేశ రాజ్యాంగాన్ని మార్చాలని పదేపదే ప్రయత్నం చేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అంబేద్కర్ ఇచ్చిన స్వేచ్ఛ, సామాజిక, సమానత్వాన్ని బిజెపి నుండి ముప్పు ఉందని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సిడం గణపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతకాని సంఘం భవనానికి రూ.50 లక్షలు మంజూరు



బెల్లంపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
నేతకాని మహర్ హక్కుల సేవా సంఘం జిల్లా భవనానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ.50 లక్షలు మంజూరు చేయించారని తెలంగాణ నేతకాని హక్కుల సేవా సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా సీనియర్ నాయకులు మహేందర్‌లు తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్ లు జిల్లా నేతకాని సంఘం భవనానికి నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణానికి అన్ని విధాల కృషి చేస్తామని వారు ఇచ్చిన హామీని నేడు ఎంపీ నిలబెట్టుకున్నారని వారు స్పష్టం చేశారు. ఎంపీకి, ఎమ్మెల్యేలు తమ సంఘానికి చేసిన చేసిన కృషి జీవిత కాలం మర్చిపోమన్నారు. 2007లో జాడి మల్లయ్య 12 గుంటల భూమి ఇవ్వడంతో మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టివాడలో రూ.3 కోట్లతో భావన నిర్మాణం చేపట్టామన్నారు. అందుకు ఐటీడీఏ చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్ నేడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపీ కోటా నిధులు మంజూరు చేయించడంతో భవనంలో రెండవ అంతస్తు నిర్మించనున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేతకాని మహర్ హక్కుల సేవా సంఘం జిల్లా నాయకులు మహేష్, బానేష్, శివలింగయ్య, రామకృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.



## పల్లె పల్లెకు బీజేపీ

మందమర్రి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా ఈ నెల 10,11,12 తేదీలలో పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని చిర్రకుంట గ్రామంలో మండల క్రియాశీల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10,11,12 తేదీలలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గావ్ చలో కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో పర్యటించి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయిలో పది మంది ఇతరులు సభ్యులతో కూడిన కమిటీని నియమించి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. బీజేపీ మండల అధ్యక్షులు గిర్నాటి జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య, జిల్లా నాయకులు అక్కల రమేష్, దేవరనేని సంజీవరావ్, బీజేవైఎం మండల అధ్యక్షులు పెంచాల రంజిత్, వంజరి వెంకటేష్, ధారవేణి రవికుమార్, కర్రే రాజయ్య, దుర్గం మల్లేష్, రాజేష్ నాయక్, ఎనగందుల చిరంజీవి, చిందం కుమార్, మారిశెట్టి సదానందం, ఒడ్నాల రమేష్, రాచర్ల మహేందర్, దశరథం గౌడ్, బానోత్ శీను, మంద శ్రీనివాస్, సిద్దం శ్రీనివాస్, మారుతి, దుర్గం రాజయ్య, రామటెంకి అశోక్, నీలం రాజ్ కుమార్, కందూరి రాజయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

కుభీర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)
మండలంలోని కుప్టి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమా దంలో ఇళ్లు కాలిపోయిన బాధితులను, వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం పరంగా సాయం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ రు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షుడు వడ్నం జ్యోతినగేష్, మాజీ జెడ్పీటీసీ సొంపెల్లి రమేష్, తదితరులున్నారు.



## యువత ఛత్రపతి శివాజీ బాటలో నడవాలి

మామడ, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ బాటలో నడవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పరిమండల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రామనాథ్, రంజిత్, బాపురెడ్డి, మల్లేష్, గోవర్ధన్ రెడ్డి, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా మూల్యాంకనం చేయాలి

నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

ఎలాంటి తప్పులు లేకుండా పదో తరగతి మూల్యాంకనం చేయాలని ఆర్జేడీ సత్యనారాయణ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జరు గుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని ఆయన డీఈవో రామారావు తో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్యూటీలో జాయిన్ కాని వారు ఉంటే మంగళ వారంలోపు సెయిం ట్ థామస్ హైస్కూల్ లోని స్పాట్ సెంటర్ లో రిపోర్ట్ చేయాలని, లేకపోతే సీసీఎ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్ర మంలో క్యాంప్ అధికారి రామారావు, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు ముడారపు పరమేశ్వర్, వైవీ రమణారెడ్డి, సీఈలు, ఏఈలు, స్పెషల్ అసిస్టెంట్లు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం

### డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీ సుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని, ఈ పథకం దేశంలోనే ఆదర్శవంతమైనదని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్దిదారులు రాజుల లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణు గోపాల్, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, మాజీ ఎంపీపీలు సాద సుదర్శన్, కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి, గాండ్ల విలాస్, కుంట పద్మాకర్, తదితరులున్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గుడిహత్నూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితేనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎస్సై మహేందర్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పట్టుదల చదివి లక్ష్యం వైపు ముందుకు సాగాలన్నారు. అప్పుడే మనం అనుకున్న లక్ష్యం సాధిస్తామని ఆయన అన్నారు. అనంతరం గ్రూప్- 1 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి డీఎస్పీ ఉద్యోగం సాధించిన ఎస్సై మ హేందర్ ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సిబ్బంది సన్మానించారు.

---

- రోహిణి కార్తేకు నెల రోజుల ముందే భానుడి భగ భగలు
- ఆదిలాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో 42.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- పగటి వేళల్లో కర్ఫ్యూను తలపిస్తున్న ప్రధాన వీదులు
- వడగాలుల ధాటికి అల్లాడుతున్న జనం
- సింగరేణి గనుల్లో ఎండప్రచండం
- వ్యాధుల బారిన వృద్ధులు, చిన్నారులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



# ప్రచండమే!

### దంచికొడుతున్న భానుడు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు జనాన్ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. మూడు రోజులుగా ఎండలు మండి పోతున్నాయి. వరుసగా మరో మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆందోళన మరింత తీవ్రం అవుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల స్థాయిలో నమోదు అవుతున్నాయి మంగళ వారం రాష్ట్రంలో అత్యధికంగా 42.3 డిగ్రీలు నమోదు కాగా నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సైతం 41 నుంచి 42 డిగ్రీల దాకా నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నది. వర్షాకాలం సీజన్‌లో భారీ వర్షాలు కురవకపోవడం ఈసారి తీవ్రమైన ఎండలకు కారణం అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఎండల పరిస్థితి జన సంచారానికి తీవ్రమైన అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వ పనులతో పాటు వ్యవసాయ మార్కెట్లలో ధాన్యం అమ్ముకునేందుకు వస్తున్న రైతులకు ఎండలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సింగరేణిలో ఆందోళనకరం.. భారీ ఎండలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలో ఆందోళనకరంగా మారుతున్నాయి బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, శ్రీరాంపూర్, ఆసిఫాబాద్, తాండూర్, గోలేటి, తిర్యాని, కాజీపేట ప్రాంతాల్లో తీవ్రమైన వేడి పెరిగింది. సిర్పూర్ పేపర్ మిల్ విస్తరించి ఉన్న కాగజ్నగర్ టౌన్ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఎండ తీవ్రత విపరీతంగా పెరగడం తో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు ఎండ తీవ్రతను తట్టుకోలేని పరిస్థితి కనిపిస్తోంది అత్యవసరమైతే మినహా ప్రజలు బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రవ్యాప్తంగా రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు రెండు నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాతావరణంలో నెలకొన్న మార్పులతో గత వారం ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. గత రెండు రోజుల నుంచి మళ్లీ గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం చాలా చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల వరకు పెరిగినట్లు తెలిపింది. అత్యధికంగా ఆదిలాబాద్, జిల్లాలో 42.3 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. ఎండలు ఇలానే కొన సాగితే తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేయనున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. అంతే కాకుండా ఎండల తీవ్ర ఎక్కువ ఉన్న సమయాల్లో చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

---

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



ఖానాపూర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

ఖానాపూర్ మండలం సూర్జాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక మార్గంలోనే మానసిక ప్రశాంతత ఉంటుందని, శాంతిని కాంక్షిస్తూ లోకకళ్యాణార్థం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హనుమాన్ దీక్ష ఉపాసకులు భోగ శ్రీనివాస్, వేద పండితులు యజ్ఞాచార్యులు చక్రపాణి నరసింహ మూర్తి, ప్రధాన అర్చకులు కోటపల్లి అనిల్, అర్చకులు కోటపల్లి నితీష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి ఈ చాలీసా కార్యక్రమానికి ప్రజలు హాజరయ్యారు. జాన్సన్ నాయక్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

## తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి



ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళి కతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 15 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామాలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండానే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీరు అందించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్లు, మోటార్లు, గేట్ వాల్ వంటి మరమ్మత్తులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరు అందని గ్రామాలలో ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. గ్రామాలలో మ్యాజిక్ సోక్ ఫీట్స్, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణం కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మొదటి విడత పైలట్ గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ నిర్మాణాలను పూర్తి చేసినవారికి సంబంధిత బిల్లులు చెల్లించాలని, ఇంకా ప్రారంభించని వారు త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

---



## చిన్నారులకు కంటి పరీక్షలు

మంచిర్యాల, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లాలో అంగన్వాడీ కేంద్రంలోని 60 మంది చిన్నారులకు కంటి వైద్య పరీక్ష నిర్వహించినట్లు మంగళవారం మంచిర్యాల డీఎంహెచ్ఓ హరీష్ రాజు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని భగవంత వాడలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నిర్వహించిన కంటి పరీక్షల్లో సీనియర్ సివిల్ జడ్జి అర్పిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరితో కలిసి మాట్లాడారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎమ్మెల్యే హరీష్ బాబు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)

కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలకు అర్హులైన వారు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్ లో 314 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లికి ప్రభుత్వం అందిస్తున్న కానుకను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్, ఆర్ఐ సిద్ధార్థ, సీనియర్ అసిస్టెంట్ ప్రమీల, నాయకులు శివ, అశోక్ పాల్గొన్నారు.





# 'కూలీ' లెక్కలు మారాయి!

సూపర్ స్టార్ రజనీకాంత్ , లోకేష్ కనగరాజ్ కాంబోలో రాబోతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'కూలీ'పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. పాన్-ఇండియా లెవెల్ లో బిగ్గెస్ట్ గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న కూలీ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోకేష్ కనగరాజ్ ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేయనున్నారు. అయితే హృతిక్ రోషన్, ఎన్టీఆర్ వార్ 2 కూడా అదే డేట్ లాక్ చేసుకుంది. దీంతో కూలీ- వార్ 2 బాక్సాఫీస్ వద్ద పోటీ పడుతుండటం విశేషం. అయితే, కూలీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమా తెలుగు డబ్బింగ్ హక్కులను దక్కించుకోవడానికి సన్ పిక్చర్స్‌లోని కూలీ మేకర్స్‌తో ఏకంగా ఆరుగురు తెలుగు నిర్మాతలు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కూలీ తెలుగు వెర్షన్ హక్కుల కోసం మేకర్స్ రూ.40 కోట్లు డిమాండ్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ డీల్ ను ఆరుగురు తెలుగు నిర్మాతలలో ఎవరు సొంతం చేసుకుంటారో త్వరలో తెలియనుంది.కూలీలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. రజినీ సరసన పూజా హెగ్డే ఐటమ్ సాంగ్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలవనుంది. అలాగే, ఉపేంద్ర, సత్యరాజ్, శృతి హాసన్, బాలీవుడ్ స్టార్ హీరో ఆమీర్ ఖాన్ కూడా క్యామియో పాత్రలో కనిపించనున్నారు. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు.



# రిలీజ్ పై క్లారిటీ

ప్రభాస్- మారుతి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజాసాబ్' పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ మూవీ రిలీజ్ ఎప్పుడెప్పుడా అని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నేపథ్యంలో ఒక అభిమాని, సినిమా రిలీజ్ డేట్ పై క్లారిటీ ఇవ్వాలంటూ సోషల్ మీడియాలో డైరెక్టర్ మారుతిని ప్రశ్నించాడు. అయితే ఆ అభిమాని తన పోస్ట్‌లో, " మీరు కావాల్సినంత సమయం తీసుకోండి. అవుట్‌పుట్ పై మీకు ఫుల్ కాన్ఫిడెన్స్ వచ్చినప్పుడే 'రాజాసాబ్'ను రిలీజ్ చేయండి. కానీ నవంబరులోనా? వచ్చే ఏడాదిలోనా? లేదా ఇంకెప్పుడైనా? అనేది దయచేసి మీడియా ద్వారా అధికారిక సమాచారం ఇవ్వండి. రిలీజ్ పై క్లారిటీ ఇస్తే అభిమానులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టరు" అని పేర్కొన్నాడు. అయితే దీనికి మారుతి సమాధానం ఇచ్చారు "పీపుల్ మీడియా ఫ్యాక్టరీ (నిర్మాణ సంస్థ) విడుదల తేదీ గురించి అధికారిక సమాచారం ఇస్తుంది. ప్రస్తుతం సీజీ వర్క్ వెరిఫికేషన్ జరుగుతోంది. సినిమా రిలీజ్ అనేది ఎన్నో అంశాలతో ముడిపడి ఉన్న విషయం. ఒక్కరి వల్ల జరిగేది కాదు. అందుకే సమయం పడుతుంది. కాస్త ఓపిక పట్టండి. మేము మీ అంచనాలను అందించేందుకు ఎంత కష్టపడుతున్నామో మీకు తెలుసు.



# శ్రీలీల లవ్ స్టోరీ

బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్, టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల.. ప్రేమలో మునిగి తేలుతున్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అనురాగ్ బసు దర్శకత్వంలో శ్రీలీల తన బీటౌన్ డెబ్యూ మూవీ చేస్తుండగా.. అందులో కార్తీక్ హీరోగా నటిస్తున్నారు. ఆ మూవీ షూటింగ్ టైమ్ లోనే ఇద్దరూ లవ్ లో పడ్డట్టు టాక్ వచ్చింది. ఆ తర్వాత మూవీ షూటింగ్ కు సంబంధించిన కొన్ని ఫోటోలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అందులో ఇద్దరూ చాలా క్లోజ్ గా కనిపించారు. అంతకుముందు కార్తీక్ తల్లి ఓ కార్యక్రమంలో తనకు కాబోయే కోడలు గురించి మాట్లాడారు. ఓ మంచి డాక్టర్ ను తమ ఇంటి కోడలిగా చేసుకోవాలనుందని అన్నారు.రీసెంట్ గా శ్రీలీల.. ఇన్‌స్టాగ్రామ్ చిట్ చాట్ లో ప్రేమపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. దీంతో శ్రీలీల, కార్తీక్ లవ్ లో ఉన్నారని అంతా ఫిక్సయిపోయారు. అయితే తాజాగా కార్తీక్ ఆర్యన్ ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరో విషయంపై మాట్లాడుతూ.. తనకు ఇండస్ట్రీలో గర్ల్ ఫ్రెండ్ లేదని తెలిపారు. అయితే కార్తీక్ రూ.50 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లు కొద్ది రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. దీనిపై స్పందించిన ఆయన.. ఇండస్ట్రీలో అంత పారితోషికం తీసుకునే నటుడు తాను ఒక్కడినేనా అని క్వశ్చన్ చేశారు. ఇంకా చాలా మంది ఉన్నారని అన్నారు. కానీ వారి గురించి ఎవరూ వార్తలు రాయరని అన్నారు.తనకు ఇండస్ట్రీలో ఎవరి సపోర్ట్ లేదని, అందుకే అలాంటి వార్తలు రాస్తారని వ్యాఖ్యానించారు. ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చిన తనకు ఇండస్ట్రీలో అన్నదమ్ములు, ఫ్రెండ్స్, గర్ల్ ఫ్రెండ్ లేరని తెలిపారు. రూమర్స్ క్రియేట్ చేయడానికి కొందరు ఎప్పుడూ రెడీగా ఉంటారని, తమకు నచ్చని వారి కోసం అలా చేస్తారని చెప్పారు.అయితే తన కామెంట్స్ లో శ్రీలీల పేరు ఎక్కడా కార్తిక్ ఆర్యన్ ప్రస్తావించకపోయినా..సినీ ఇండస్ట్రీలో గర్ల్ ఫ్రెండ్ లేదని చెప్పడం గమనార్హం. కానీ నెటిజన్లు మాత్రం ఇద్దరూ లవ్ లో ఉండడం నిజమేనని అంటున్నారు. మొత్తానికి శ్రీలీల, కార్తీక్ లవ్ మ్యాటర్ హాట్ టాపిక్ గా మారింది. మరి ఆ విషయంలో అసలు నిజమేంటో వాళ్లకే తెలియాలి.

# సన్నబియ్యంతో పేదలకు ఆహార భద్రత





- సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సన్నబియ్యంతో ఆరోగ్య ప్రయోజనాలు
- బియ్యాన్ని దళారులకు విక్రయించొద్దు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- లబ్ధిదారుడి ఇంట్లో సహపంక్తి భోజనం

**నిర్మల్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్ కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలని వాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కాలనీలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, ఖానాపూర్ తహ సిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహ శక్తుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి



**కోటపల్లి, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

సంఘ విద్రోహ శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. మంగళవారం తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దు కోటపల్లి మండలంలోని వెంచపల్లి గ్రామంలో కోటపల్లి ఎస్ఐ రాజేందర్‌తో కలిసి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాణహిత నది తీరంను సందర్శించి పడవలు నడిపే యజమానులు, మత్స్యకారులతో మాట్లాడారు. సరిహద్దులలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించినా, కదలికలలో తేడా కనిపించిన వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. సరిహద్దు గుండా రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులతో మాట్లాడి వారి వివరాలు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. సైబర్ మోసాలు జరుగుతున్న తీరును వివరించి, నేరాల ని యంత్రణ చర్యలను వివరించారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు సహ రించాలని, మత్తు పదార్థాల విక్రయాలు జరిగిన, సేవించిన పోలీస్‌లకు తెలియచేయలన్నారు. మహిళ భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

# ఎస్పీఎం యాజమాన్యం వైఖరి మార్చుకోవాలి

## బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY




**కాగజ్‌నగర్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

కార్మికుల పట్ల ఎస్పీఎం యాజమాన్యం అవలంభిస్తున్న మొండివైఖరి మార్చుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమ పునఃప్రారంభానికి బీఆర్ఎస్ ప్రభు త్వం ఎంతో కృషి చేసిందన్నారు. పరిశ్రమ పునఃప్రారంభం తర్వాత ఇతర ప్రాంతాలకు చెందిన వారిని అందలమెక్కించుకొని స్థానిక కార్మికులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించకుండా అన్యాయం చేస్తుందని ఆరోపించా రు. కార్మికుల శ్రేయస్సు కోరి నాటి పరిశ్రమల మంత్రి కేటీఆర్ ప్రభుత్వం తరఫున జీఎస్టీ, విద్యుత్, పెద్దవాగు నీరు, కలప, బొగ్గు ఇతర రాయితీలు కల్పించాలని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి లక్షల రూపాయల్లో జీతాలు ఇస్తూ స్థానికులకు మాత్రం 25 వేలు మించి ఇవ్వడం లేదని దీంతోపాటు క్యాంటీన్ సౌకర్యం కూడా కల్పించకపోవడం శోచనీయన్నారు. ఉద్యోగ అర్హత ఉన్న 200 మంది కార్మికులను ఇప్పటికీ ఉద్యోగంలోకి తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. కార్మిక సమస్యలు నెరవేరాలంటే గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాజ్ కుమార్ ,శ్యామ్ రావు, మోయిన్ ,కార్మిక సంఘం నాయకుడు ఓదెలు కార్మికులు రాములయ్య , అశోక్ రాజన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత
## 14వ తేదీ వరకు అవకాశం - కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి సందర్శించి రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథ కాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఇతర ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువత మీ - సేవ కేంద్రాల ద్వా రా చేసుకున్న దరఖాస్తుల ప్రతులను సంబంధిత దరఖాస్తుదారుల నుండి తీసుకొని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు జతపరచవలసిన పత్రాలు పరిశీలించాలని, ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో వచ్చిన దరఖాస్తులను OBMMS పోర్టల్‌లో నమోదు ప్రక్రియను పరిశీలించి పథకం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సహకార సంస్థ ఈ . డి. సజీవన్, మండల తహసీల్దార్ రోహిత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఈ - డిస్టిక్ మేనేజర్ గౌతమ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.